## విలేకరులు కావలెను

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

**Cell: 9247819181**
**8309605189**



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల మంగళవారం20 ఆగస్టు 2024 పేజీలు : 4 వేల : 2.00


## అన్నా-చెల్లెళ్ళ అనుభందానికి రక్షా బంధన్ ప్రతీక...

**-హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్...**

**హుజురాబాద్, ఆగష్టు19( మన వార్తా ప్రతినిధి)** రక్షా బంధన్ సందర్భంగా సమాజంలో సోదర భావం మరింత పెంపొందాలని,హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలందరికీ రక్షాబంధన్ శుభాకాంక్షలు కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడబిడ్డల సంక్షేమం కోసం ఆలోచించే ఓకే ఒక్క పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు.ఉచిత బస్ సౌకర్యం ద్వారా అనేక మంది ఆడబిడ్డలకు చేయూత ఇచ్చాం అని అన్నారు. మహిళల రక్షణ పట్ల,మహిళల అభ్యున్నతికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని దాంట్లో భాగంగానే ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని అందించామని,ఉచిత బస్ సౌకర్యం ద్వారా అనేకమంది స్త్రీలు లబ్ధి పొందారని అన్నారు.అలాగే రాబోయే రోజుల్లో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.



## జమ్మికుంటలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం




**జమ్మికుంట, ఆగష్టు19( మన వార్త ప్రతినిధి )**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా స్థానిక ఫోటోగ్రాఫర్ సీనియర్ ఆధ్వర్యంలో ఫోటోగ్రాఫర్లు అందరూ కలిసి కేక్ కటింగ్ చేసి నిర్వహించారు. అనంతరం స్థానిక శివాలయంలో ఫోటోగ్రాఫర్ యూనియన్ సభ్యులందరూ కలిసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట ఫోటోగ్రాఫర్ మండల అధ్యక్షులు చిన్నింటి నాగేంద్ర,గౌరవ అధ్యక్షులు శివన్న బి.కే.వెంకన్న, ముఖ్య సలహాదారులు రచ్చ గణేష్, సంగ అశోక్,వైస్ ప్రెసిడెంట్ ఆజాద్,వర్కింగ్ ప్రెసిడెంట్ సందీప్, కార్యదర్శి రవి,కొక్కుల దేవేందర్, శ్రీరాములు,ఉపేందర్,దేవరకొండ హరీష్,సునీల్, రఫీ, రాజనర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

## స్కూటీని ఢీ కొట్టిన కారు...



**జమ్మికుంట, ఆగష్టు19( మన వార్త ప్రతినిధి )** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని నాగంపేట గ్రామంలో సోమవారం ఇల్లంతకుంట మండలం లో లైన్ ఇన్స్పెక్టర్గా పనిచేస్తున్న రాచపల్లి రాజయ్య అనే వ్యక్తి తనకు చెందిన ద్విచక్ర వాహనాన్ని తీసుకొని 33 కెవి లైన్ రిపేరును నాగంపేట బస్టాండ్ వద్ద చేస్తూ తన ద్విచక్ర వాహనాన్ని రోడ్డు పక్కన పార్కు చేయగా ఇల్లంతకుంట మండలంలోని మల్లన్న పల్లె గ్రామానికి చెందిన కలాల అఖిల్ అనే వ్యక్తి అధిక వేగంతో నిర్లక్ష్యంగా డ్రైవ్ చేస్తూ రాజయ్య కు సంబంధించిన స్కూటర్ను ఢీ కొట్టి పక్కనే ఉన్న కరెంటు స్తంభాన్ని ఢీ కొట్టి అనంతరం రోడ్డు పక్కన గల ఇనుప సామాను దుకాణంలోకి దూసుకుని వెళ్లి కారు పల్టీలు కొట్టినట్లు ఈ ప్రమాదంలో సుమారు రెండు లక్షల 30 వేల విలువైన ఆస్తి నష్టం జరిగిందని లైన్ ఇన్స్పెక్టర్ రాచపల్లి రాజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పట్టణ ఇన్స్పెక్టర్ వరగంటి రవి తెలిపారు.


## కీ.శే.అంచూరి ప్రదీప్ చూపు సజీవం..



**వర్కాల, ఆగష్టు19( మన వార్త ప్రతినిధి )** హన్మకొండ జిల్లా,పర్కాల మండలం నివాసి అయిన అంచూరి ప్రదీప్ (33) 18.08.24 రోజున రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా, కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు యర్ర సుధీర్ కుమార్ సంతోష్, నేత్రదానంపై అవగాహన కల్పించగా , కుటుంబ సభ్యులు ఒప్పుకోవడంతో సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరహరి ఆధ్వర్యంలో, వరంగల్ ఎల్ వీ పి టెక్నీషియన్ నరేందర్ సహకారంతో నేత్ర సేకరణ చేసి హైదరాబాద్ ఎల్ వీ పి ఐ బ్యాంక్ పంపడం జరిగింది.నేత్రదానంతో ఇద్దరి అంధులకు చూపు.అభినందించిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు.నేత్రాలను సేకరించిన ఎల్ వీ పి వరంగల్ టెక్నీషియన్ నరేందర్ .ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భార్య ప్రియాంక, తల్లి తండ్రులు స్వరాజ్య లక్ష్మి రాజమౌళి ,అన్నలు రాజు,దిలీప్ సోదరీమణులు తడవర్తి రమాదేవి,తోట రజిత,తడవర్తి స్వప్న ,బావలు మరియు బంధు మిత్రులకు,పిల్లలు శ్రీహాన్ ,హృదాన్స్ లకు , సహకరించిన యర్ర సుధీర్ కుమార్,సంతోష్, డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు లకు పర్కాల సామాజిక సేవకులు లయన్ బుట్టోజు వెంకన్న (ఆప్తాలమిక్ టెక్నీషియన్), సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ , జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి , జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి,ముఖ్య సలహాదారులు నూక రమేష్, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి,ప్రచార కార్యదర్శి వాసు , కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు నరహరి,లగిశెట్టి చంద్రమౌళి మరియు బంధు మిత్రులు అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.

### శ్రీ సంతోషి మాత దేవాలయ హెూమాది కార్యక్రమంలో

## అమ్మవారి సాక్షాత్కారము...



**జమ్మికుంట,ఆగష్టు19( మన వార్త ప్రతినిధి )**
జమ్మికుంట పట్టణంలో పున్నమి రోజు అమ్మవారి పుట్టినరోజు సందర్భంగా ప్రతి పౌర్ణమికి నిర్వహిచ్చేటువంటి హెూమాది కార్యక్రమంలో అమ్మ వారి సాక్షాత్కారము. జమ్మికుంట శ్రీ సంతోషి మాత దేవాలయ ఆలయ పురోహితులు రేవూరి వసంత, కుమార్ రతన్ శర్మ మాట్లాడుతూ స్వస్తిశ్రీ క్రోధి నామ సంవత్సరము దక్షిణాయనము శ్రావణమాసం పౌర్ణమి శ్రీ సంతోషి మాత దేవి పుట్టినరోజు సందర్భంగా ప్రతి పౌర్ణమికి అమ్మవారి యొక్క అర్చన, ఆరాధన మరియు హెూమాది కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా తేదీ 19. 8. 2024. సోమవారం రోజున అమ్మవారికి పౌర్ణమి అర్చన, ఆరాధన నిర్వహించినాము. హెూమం నిర్వహిస్తుండగా పూర్ణ స్వరూపంగా అదేవిధంగా అమ్మవారి సాక్షాత్కారం ఆకారస్వరూపంగా హెూమ రూపంలో దర్శనం ఇవ్వడం జరిగిందని వారు అన్నారు. అమ్మవారి అనుగ్రహం అందరి పై ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. సదా ఆ పరమేశ్వరి తన భక్తులను పుత్రుల వలె కాపాడుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో గోసంరక్షణ ఏర్పాటు



**జమ్మికుంట, ఆగష్టు19( మన వార్తా ప్రతినిధి )**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో భాగంగా పట్టణంలోని పలు రోడ్లపై తిరుగుతున్నటువంటి ఆవులు ఈ సందర్భంలో అటు ఆవులు ఇటు వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్న సందర్భాన్ని గమనించిన గర్రెపల్లి వెంకన్న ఈ విషయాన్ని పలువురు స్నేహితులు,బంధువులతో చర్చించి స్థానికంగా గోసంరక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసి గోవులకు పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు చేయడం మనసుకు ప్రశాంతతని ఇస్తుందన్నారు. నేను చేసే ప్రతి కార్యక్రమంలో బంధువులు, స్నేహితులు అండగా నిలుస్తున్నారని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సేవా కార్యక్రమాలలో ముందుండే వెంకన్నకు పలువురు అభినందనలు తెలిపారు.




మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net

MANA VAARTHA


## కరీంనగర్ బస్టాండులో ప్రయాణికుల రద్దీ...



రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని ఆదివారం కరీంనగర్ రీజియన్ వ్యాప్తంగా గతంలో ఎన్నడూ లేని విధంగా 5.20 లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు సాగించారు. 4.40 లక్షల కిలోమీటర్ల మేర బస్సులు తిప్పగా 107 ఓఆర్ వచ్చింది. మూడు రోజుల్లో 450 అదనపు ట్రిప్పుల బస్సులు నడిపారు. ఆదివారం 180 అదనపు ట్రిప్పులు నడిపినట్లు ఆర్ఎం సుచరిత తెలిపారు. కార్పొరేషన్ల పరిధిలో హైదరాబాద్, సికింద్రాబాద్ మినహాయిస్తే కరీంనగర్ రీజియన్ మొదటి స్థానంలో నిలవడం విశేషం. వరుస సెలవులు, రక్షా బంధన్ నేపథ్యంలో స్వస్థలాలకు వచ్చిపోయేవారితో ఆది, సోమవారాల్లో కరీంనగర్ బస్టాండ్ కిక్కిరిసిపోయింది.ప్రతీ ప్లాట్ ఫాం వద్ద ప్రయాణికులు పోటెత్తారు. బస్సుల్లో సీట్ల కోసం పరుగులు పెట్టారు. ఆర్ఎం ఎస్.సుచరిత, డిప్యూటీ ఆర్ఎం భూపతిరెడ్డి పరిస్థితిని సమీక్షిస్తూ రద్దీకి అనుగుణంగా బస్సులను నడిపించారు. కరీంనగర్ రీజియన్‌లోని 11 డిపోల్లో ఉన్న 860 బస్సులను తిప్పడంతోపాటు అదనంగా 150 బస్సులు నడిపామని.. హైదరాబాద్ నుంచి కూడా 50 బస్సులు తెప్పించినట్లు ఆర్ఎం సుచరిత పేర్కొన్నారు. సూపర్‌లగ్జరీ బస్సుల్లో టికెట్ రిజర్వేషన్ విధానం అమలు చేశారు. జేబీఎస్ రూట్‌లో ఎక్కువగా సూపర్‌లగ్జరీ, ఏసీ బస్సులు నడపడంతో సిద్దిపేట రూట్‌లో వెళ్లడానికి బస్సులు లేక గంటల తరబడి వేచిచూడాల్సిన పరిస్థితి తలెత్తిందని ప్రయాణికులు తెలిపారు. మరోవైపు బస్టాండ్ ఇన్‌గేట్, ఔట్‌గేట్‌ల వద్ద ట్రాఫిక్ రద్దీని నియంత్రించడం కష్టతరమైంది.